


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 37 | కర్నూలు | శనివారం 01మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్



అమరావతి,ఫిబ్రవరి28 (శ్రీచక్ర) రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి గా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్‌ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు
పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం
అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా
తొలిసారిగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

# రాజధానిని పట్టాలకు ఎక్కిస్తున్నాం

**అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు**
**రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని**
**తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు**
**సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు పెద్ద పీట**
**బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల కేశవ్**



అమరావతి,ఫిబ్రవరి28(శ్రీచక్ర) ఎన్నికల హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ఏపీ ప్రభుత్వం తాజా బ్జడెట్ ద్వారా స్పష్టం చేసింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపడంతో 2025-56 ఏపీ బడ్జెట్ తొలిసారిగా రూ.3 లక్షల మార్కును దాటింది. సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్ అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు. తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి కూడా నిధులు కేటాయించారు. ఏకంగా రూ.10 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఈసారి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నామని అన్నారు. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. గతేడాది రూ. 2.94. లక్షల కోట్లతో వార్షిక బ్జడెట్ ప్రవేశపెట్టగా ఈసారి బ్జడెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లకు చేరింది. వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపులు పెరిగాయి. అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఈసారి రూ.48,340 కోట్లను కేటాయించింది.

# రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం

**రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్**
**వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు**
**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు**
**వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చన్నాయుడు**



అమరావతి,ఫి బ్రవరి 28(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఇందులో రైతులకు శుభవార్త చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అనుసం ధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే**
**చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**



అమరావతి,ఫిబ్రవరి28(శ్రీచక్ర) : సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్**
**అందించిన చంద్రబాబుకు ధన్యవాదాలు: మంత్రి టీజీ భరత్**



అమరావతి, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): అసెంబ్లీలో ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్‌సిక్స్‌హామీలను దృష్టి లో ఉంచుకుని బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

# సంపాదకీయం

## సేఫ్ ఇన్వెస్ట్ మెంట్ గా బంగారం

చూస్తుండగానే బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రేపో మాపో గోల్డ్ రేట్లు రూ. లక్ష దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు చాలా మంది ఎదరుచూస్తున్నారు. బంగారానికి భారతీయులకూ విడదీయరాని బంధం ఉంది. బంగారం ఇప్పటికీ, ఎప్పటికీ దర్పానికి ప్రతీక. బలమైన ఫైనాన్షియల్ బ్యాకప్‌గానూ చెప్పుకోవచ్చు.వ్యక్తులకే కాదు, దేశాలకు, వివిధ ఆర్థిక సంస్థలకు కూడా బంగారం ఓ రిజర్వ్ మెకానిజం. అందుకే పుత్తడిని దాచుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఓ కల్చర్‌గా ఉంది.ఇంతకీ బంగారం పెట్టుబడుల్లో ఎన్ని ఆప్షన్స్ ఉన్నాయి? చీప్ అండ్ బెస్ట్ ఆప్షన్ ఏది? ఖరీదైన ఎంపికల వెంట ఎందుకు పడుతున్నాం? చరిత్రలో బంగారం ఇచ్చిన రాబడులు ఎలా ఉన్నాయిఒకప్పటిలాగా కాకుండా బంగారంలోనూ డిజిటల్ గోల్డ్, బాండ్స్ ఇలా రకరకాల పెట్టుబడి మార్గాలు పుట్టుకొచ్చాయి. మరి బంగారంపై పెట్టుబడి పెట్టొచ్చా అందులో ఉన్న రిస్క్ ఏంటి అనే విషయాలు తెలుసుకోండి.ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది. ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్ గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 80,000 కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవేభారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది మరియు భారతదేశంలోని బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. ఇది వడ్డీ-బేరింగ్ బాండ్‌లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5% పీఏ వడ్డీని కలిగి ఉంటుంది. అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి.బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్‌ల లాగానే పని చేస్తాయి. స్టాక్ మార్కెట్‌లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయిబంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్‌లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్‌లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్‌గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్‌లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది.ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చుఅయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి మరియు తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి.మీరు ఉత్తమమైన బంగారం పెట్టుబడి మార్గాల కోసం చూస్తుంటే ముందుగా వాటి రిస్క్ ను అంచనా వేయడం చాలా ముఖ్యం. ముందుగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోండి.. మీరు ఒక పండుగ సందర్భంగా ఆభరణాలను కొనుగోలు చేస్తుంటే, అది పెట్టుబడి కంటే వినియోగ వస్తువు అని గుర్తుంచుకోండి ? అయితే చివరికి అది ఒకటిగా ఉపయోగపడుతుంది. బంగారాన్ని కొని బాగుపడ్డ వాళ్లే కానీ, చెడిన వాళ్లు లేరని పెద్దలంటారు. కానీ ఎక్కువ ధరల వద్ద కొంటే, ఏ వస్తువైనా నష్టాలు చూడాల్సిందే. అందుకు బంగారం మినహాయింపేమీ కాదు.కానీ, గత కొన్నేళ్ల నుంచి బంగారం మంచి రాబడులు ఇస్తోంది. డిఫరెంట్ అసెట్ క్లాసెస్‌లో తనకి కూడా ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకుంది.నిఫ్టీతో పోలిస్తే బంగారం ఇచ్చిన వార్షిక రాబడి సగటు గత ఏడాది కాలంలో 30.7 శాతం, మూడేళ్ల కాలంలో 17.1 శాతం, ఐదేళ్లలో 14.3 శాతం, పదేళ్లలో 10.5 శాతంగా ఉంది.అదే సమయంలో నిఫ్టీ ఏడాదిలో 25.6 శాతం, మూడేళ్లలో 12.1 శాతం, ఐదేళ్లలో 16.3 శాతం, పదేళ్లలో 12.3 శాతం రాబడులు ఇచ్చింది.ఈ లెక్కన ఈక్విటీ మార్కెట్స్‌తో సరిసమానంగా... ఇంకా చెప్పాలంటే కొద్దిగా ఎక్కువ రాబడులు ఇచ్చింది బంగారం.మార్కెట్లలో తీవ్ర ఆటుపోట్లు, నష్టాలు, ట్రేడింగ్ రిస్కులు, ఒత్తిడులను భరిస్తూ వచ్చిన రాబడుల కంటే సింపుల్‌గా 'ఇన్వెస్ట్ అండ్ ఫర్గెట్' పద్ధతిలోనే బంగారం మంచి రాబడులు ఇస్తోందని రుజువవుతోంది.

## మూడు నెలల ఉపాధి హామీ పథకం బిల్లులను వెంటనే మంజూరు చేయాలి,- సిపిఐ డిమాండ్,




ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,28 (శ్రీ చక్ర):- వలసలను నివారించడంలో ఉపాధి హామీ పథకం పనులు అధికారులు సక్రమంగా విధులను నిర్వహించకుండా ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారని, ఉపాధి పనులను నిర్వహించడంలో చాలా మొండి వైఖరిని అవలంబిస్తున్నారని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి రాజీవ్ ఉపాధి హామీ కూలీలతో కలసి నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వలసలను నివారించడంలో కానీ, ఉపాధి హామీ పథకాన్ని నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు చేపట్టి మూడు నెలలు గడిచినా కూడా ఉపాధి హామీ కూలీలకు ఒక్క నెల కూడా వేతనాలు రాకపోవడం పై ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అది కూడా ఒక వ్యక్తికి వారానికి కేవలం 400 రూపాయలు మాత్రమే వేతనం ఇవ్వడం సిగ్గుచేటని ఉపాధి హామీ అధికారులకు ఇది నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. ఇంతవరకు బకాయి పడ్డ రెండు నెలల వేతనాలను కూలీల ఖాతాలో జమ చేయాలని తెలిపారు. 200 రోజులు పని దినాలు కల్పించాలని అలాగే ఒక వ్యక్తికి ఒక రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని 10 నుండి 15 రోజులలో వారి ఖాతాలో మొత్తాన్ని జమ చేయాలని ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ప్రతి ఒక్కరికి అందజేయాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రమాదానికి గురైన వెంటనే ప్రథమ చికిత్స అందేలాగా మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ప్రమాదవశత్తు మరణిస్తే కూడా 20 లక్షలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవికాలం కాబట్టి తాగడానికి నీటి సౌకర్యం కల్పించాలని పని మధ్యలో విశ్రాంతి తీసుకోవడానికి ప్రతి ఐదు మందికి ఒక తార్పాలియన్ ఇవ్వాలని, శాశ్వతంగా వలసలను నివారించాలంటే కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నూతన పారిశ్రమలపై దృష్టి పెట్టాలని తెలిపారు.యువతకు ఉద్యోగాలు, ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయం మెరుగుపడి వలసల నుండి శాశ్వత పరిష్కారం పొందవచ్చునని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు మాధవ్, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు గట్టి గా పని చేయాలి

×పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


×పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి





కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ గట్టిగా పని చేయాలని, పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ సంధర్బంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ గారు సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసుల వివరాలను సీసీటీఎన్స్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, మర్డర్ , రోడ్డు ప్రమాదాలు , పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎదైనా విషయం పై పోలీసు అధికారులను వివరాలను అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్స్ లు, హెల్మెట్ లు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడూ పెండింగ్ కేసుల వివరాలను టెలికాన్ఫరెన్స్ లో అడిగి తెలుసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, కె. శ్రీనివాసాచారి, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డీఎస్పీ ఉష శ్రీ , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

## 8 మంది ప్రాణాలపై ఆశ లేనట్టేనా



మహబూబ్ నగర్, ఫిబ్రవరి 28, శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో పనులు నిర్వహిస్తుండగా గత శనివారం ఉదయం సొరంగం పైకప్పు కూలిపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం సమయంలో యాభై మంది వరకు కార్మికులు అందులో పనిచేస్తుండగా.. అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, వారిలో గురుప్రీత్ సింగ్, సన్నీ సింగ్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సందీప్ సాహూ, అనుజ్ సాహూ, సంతోశ్ సాహూ, జక్తాజస్ అనే ఎనిమిది మంది టన్నెల్ లోనే చిక్కుకని పోయారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు ఆరు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ టీం, ర్యాట్ హోల్ మైనర్స్ చెప్తున్న దాని ప్రకారం.. టన్నెల్ చివరి భాగంలో పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయి. ఎటు చూసినా మట్టి, బురద, శిథిలాలే తప్ప ఆ ఎనిమిది మంది జాడ కనిపించలేదు. పైకప్పు కూలిన ప్రాంతం నుంచి టన్నెల్ 500 మీటర్ల వరకు మట్టి, బురద నీటితో ఊబిలా మారింది. టన్నెల్ ఎత్తు 10.2 మీటర్లు కాగా.. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు 9.2 మీటర్ల ఎత్తులో మట్టి దిబ్బలు ఉన్నాయి. ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మంది చనిపోయి టన్నెల్ మిషన్ చుట్టూ బురదలో కూరుకుపోయి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలాఉంటే.. కూలిన ప్రాంతంలో శిథిలాలను, మట్టిని తొలగిస్తే పైనుంచి మరింత మట్టి కూలే ప్రమాదం ఉందని రెస్క్యూ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి భయానకరంగా ఉంది. గంటకు కనీసం 5వేల నుంచి 10వేల లీటర్ల వరకు నీరు వస్తుండటంతో రెస్క్యూ చేపట్టడం అతిపెద్ద సవాలుగా మారింది. నీటిని పవర్ ఫుల్ మోటార్లతో తోడేస్తున్నా ఊబిలా మారిన బురదను తొలగించే పరిస్థితి కనిపించడం లేదు. ఈ టన్నెల్ లోపల ఆక్సిజన్ కూడా అందడం లేదని, ఊపిరి తీసుకోవడమూ కష్టమవుతోందని సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టన్నెల్ లో గల్లంతైన వారు ప్రాణాలతో బయటపడే ఛాన్స్ లేదని అంచనా వేస్తున్నారు.మరో వైపు టన్నెల్ ప్రమాదంపై ꠰ఖీూ ఓవరాక్షన్ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైరయ్యారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఎందుకు పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే.. కనీసం అక్కడకు కేసీఆర్ వెళ్లలేదని మంత్రి అన్నారు. మాసాయిపేటలో చిన్నారులు ప్రాణాలు కోల్పోతే కేసీఆర్ కనీసం అడుగు కదపలేదని చెప్పారు. ఇప్పుడు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిపుణులతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. కూలిపోయిన మట్టిని త్వరగా త్వరగా తీసివేస్తాం. మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అవుతుంది. రెండు మూడు నెలల్లో ఈ టన్నెల్ ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును కంప్లీట్ చేస్తాం. ఈ ఘటనకు ప్రధాన కారణం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వమే. వాటర్ డివాటరింగ్ కు కనీసం విద్యుత్ ప్రొవైడ్ చేయలేని చేతకానితనం బీఆర్ఎస్ ప్రభుత్వానిది' అని మంత్రి ఫైరయ్యారు.హరీష్ రావు మీ సలహాలు మాకు అవసరం లేదు. మీ కన్నా పెద్ద నిపుణులు టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్నారు. తెలంగాణలో జేబులు నింపుకోవడానికి కేసీఆర్ ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు.

## శ్రీశ్రీ సిద్ధారూఢ స్వామి రథోత్సవం

బిభారీగా తరలివచ్చిన అశేష భక్త జనం.

-భక్త జనసంద్రమైన బస్టాండ్ ప్రాంగణం.

-రథోత్సవానికి రుద్రాక్ష మాల సమర్పించిన మఠం పార్వతమ్మ పంపాపతి స్వామి





పెద్దకడుబూరు ఫిబ్రవరి28 ( శ్రీ చక్ర): పెద్ద కడుమబూరు మండల కేంద్రంలో వెలసిన,భక్తుల ఇలావేల్పుగా పిలవబడే? .భక్తుల కోరికలను తీర్చే శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది.ప్రధానంగా ఉదయం నుంచి స్వామి వారి సన్నిధిలో ఆలయ ధర్మకర్త, బాపురం సోదరులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి రుద్రాభిషేకం, జలభిషేకం,పంచామృతా భిషేకం,బిల్వార్చన, కుంకుమార్చన, ఆకుపూజ,మహామంగల హారతి వంటి విశేష పూజలు నిర్వహించారు.అలాగే వెండి ఆభరణాలు,పెద్ద ఎత్తున పూలమాలలతో స్వామి వారిని అలంకరించారు.మండలంలోని చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంగణం భక్త సంద్రంతో కిక్కిరిసింది.భక్తులు స్వామివారికి దుప దీప నైవ్యద్యాలతో పాటు తమ మొక్కుబడులను సమర్పించారు.సాయంత్రం 7:15నిమిషాలకు రామలింగారెడ్డి ఇంటి నుంచి మేటి కుంభంతో రథం వద్దకు చేరుకున్నారు. అనంతరం వంశపారంపర్యంగా ఆలయ ధర్మకర్త బాపురం సోదరులు ఆధ్వర్యంలో రథోత్సవానికి విశేష పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు శ్రీ సిద్దేశ్వర మహా స్వామికి జై?..అనే జయ జయ ధ్వనుల మధ్య బస్టాండ్ ప్రాంగణం మారుమోగింది.మరియు మేళా తాళలు,డప్పు వాయిద్యాలు, సకల వాయిద్యాల మధ్య రథోత్సవం ఎదురు బసవన్న దేవాలయం వరకు వెళ్లి తిరిగి యథా స్థానానికి చేరుకుంది.అదేవిధంగా రథోత్సవం సందర్భంగా పొట్టేలు పోటీలు



మూంకవ ులు నాటకం బల ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ నంఘ ుటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో ఎస్ఐ నిరంజన్ రెడ్డి పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు...


## FORM IV

Statement about ownership and other Particulars about newspaper **SREE CHAKRA TELUGU DAILY** to be Published in the first issueevery year after the last day of February 2025.

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Kurnool |
| 2. Periodicty of its Pulication | : | Daily (M) |
| 4. RNI No. | : | **APTEL/2012/46940** |
| 5. Printers Name | : | **Dr. K. HARINATHA REDDY** |
| Nationality | : | Indian |
| Address | : | **Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh** |
| 6. Publisher Name | : | **Dr. K. HARINATHA REDDY** |
| Nationality | : | Indian |
| 7. Editor's Name | : | **Dr. K. HARINATHA REDDY** |
| Nationality | : | Indian |
| Address | : | D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool -518004,Andhra Pradesh |
| 8. Names and Address and Individuals who own the news papers or Share holders holding more than one Percent of the total capital. | : | **Dr. K. HARINATHA REDDY** |

I **Dr. K. HARINATHA REDDY** hereby declare that the Particulars given above are true to the best of my Knowledge and belief .

Date : **28.02.2025**

Sd/-
Signature of Publishers

# కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

× నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు

× పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలి

× మురుగు కాలువల్లో తక్షణమే మరమ్మత్తులు





కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): నగర పరిధిలోని కాలనీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం 46వ నరసింహారెడ్డి నగర్‌లో వివిధ కాలనీల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల్లో పూడికతీత పనులు, ధ్వంసమైన మురుగు కాలువలు, కేసి కాలువ వద్ద రక్షణ వలయంలను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేపట్టాలని, వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి వృథాకు ఆస్కారం లేకుండా తక్షణమే పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలని పేర్కొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అంతకన్నా ముందు ఆయన కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అదేవిధంగా నెహ్రూ నగర్, పోస్టర్ కాలనీ, ఎస్టిబిసి గ్రౌండ్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, డిఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూలుకు అదనపు కౌంటర్



కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): నగరంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌కు సంబంధించి శుక్రవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం వద్ద జనరద్దీ ఎక్కువగా ఉండటంతో, అధికారులు అప్పటికప్పుడు అదనంగా మరో కౌంటర్ ఏర్పాటు చేశారు. రాత్రి వరకు ట్రేడ్ లైసెన్స్ రుసుములను వసూలు చేశారు. పన్ను వసూలు కేంద్రాన్ని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు పరిశీలించారు.

## మైనార్టీ సంక్షేమం కోసం 5,434 కోట్ల భారీ నిధులను కేటాయించిన కూటమి ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి మన్సూర్ అలీఖాన్**

కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, దేశంలోనే మొదటిసారిగా అత్యధిక నిధులను మైనార్టీ సంక్షేమానికి కేటాయించిన రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి మన్సూర్ అలీఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి మైనార్టీల సంక్షేమం కొరకు కట్టుబడి ఉన్నట్టు మరోసారి రుజువు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం సమాజం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఈ విజయములో కీలక పాత్ర పోషించిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.



# ఈ నెల 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు

×ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

×పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ ఉండాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): ఈ నెల 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..చీఫ్ సూపరింటెండెంట్ లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. గత 3 సంవత్సరాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. స్టోరేజ్ పాయింట్ లను కూడా ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. స్టోరేజ్ పాయింట్ వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్ లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు , పేపర్ కోడ్, మీడియం లను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు.. ఎగ్జామినేషన్ సెంటర్ లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు. జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచ్ లను పరీక్ష కేంద్రాల లోపలికి తీసుకొని రాకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక?షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్ సౌకర్యాలు ఉన్నాయా? లేదా? ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు..మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. వాల్ లేని హైస్కూళ్ల కు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డిఈవో లు, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి

కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించండి

గడువులోపు పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు..త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు.. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు.. అదేవిధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజక వర్గానికి ఒక ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు.. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి కారణాలు ఏంటి అని చర్చించాలని సూచించారు..అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కూడా దరఖాస్తులు పెండింగ్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లో వెనుకబడిన మండలాలకు పరిశ్రమల శాఖ అధికారులు వెళ్లి, సర్వే పూర్తి చేసేలా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జిఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..మాస్మెంల ఏర్పాటుపై అవగాహనా సదస్సులను నిర్వహించి, అన్ని శాఖల అధికారులను ఈ సదస్సులకు ఆహ్వానించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.×రూ. 1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్ లకు రూ. 1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 8 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 77,16,239/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 6 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 2,61,078/-, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 2 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 2,11,846/- లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కి సంబంధించి రూ. 86,63,428/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రంగనాథ స్వామి వారి పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): నగరంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈ నెల నెల 2వ తేదీ నుంచి 8 తేదీ వరకు జరగనున్న గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల ప్రచారం పోస్టర్లను, ఆహ్వాన పత్రికలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా, సభ్యులు శేష ఫణి, భూమా కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా గోదా రంగనాయకి సమేత శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా మాట్లాడుతూ మార్చి రెండవ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆలయ రెండవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఇందుకు సంబంధించిన ప్రచార వాల్పోస్టర్లను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారని వెల్లడించారు .ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రంగనాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలని వివరించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే ప్రతిరోజు ఉదయం, రాత్రి వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.



## ×పదవి విరమణ పొందిన ఎర్ హెడ్ కానిస్టేబుల్ బి. గంగాధరప్పను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం పదవి వీరమణ పొందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి . గంగాధరప్ప ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు

## దేశం గర్వించదగ్గ ఉద్యమకారుడు చంద్రశేఖర్...!

### ఎం.బి సి సంఘం అధ్యక్షులు యాట్ల.



రామచంద్రపురం, ఫిబ్రవరి 28(శ్రీచక్ర)భారతీయ ఉద్యమకారుడు,దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో ఒకడు చంద్రశేఖర్ సీతారాం తివారీగా పిలవబడే చంద్రశేఖర్ అజాద్ అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు.ఈమేరకుచంద్రశేఖర్ అజాద్ 94 వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదురించి మహాత్మా గాంధీ చేస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ధైర్య సాహసి,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చంద్రశేఖర్ ఆజాద్ ని స్మరించుకోవడం నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యుడు మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆధాలత్ కార్యక్రమం జయప్రదం చేయాలి.



రామచంద్రపురం, ఫిబ్రవరి 28(శ్రీచక్ర):వచ్చే నెల మార్చి 8 వతేదిన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామచంద్రాపురం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి ఎం .శంకర రావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో రామచంద్రపురం నుండి ఎక్కువ సంఖ్యలో కేసులు ఇచ్చి న్యాయవాదులు సహకరించారని అలాగే వచ్చే లోక్ అదాలత్ కార్యక్రమంలో కూడా మరిన్ని ఎక్కువ కేసులు ఇవ్వడానికి న్యాయవాదులు ముందుకు రావాలని కోరారు. రామచంద్రపురం లో అదనపు జిల్లా కోర్టు ఏర్పడి మూడు నెలలు పూర్తి అయ్యిందని, అప్పీల్ కేసులు, సివిల్ కేసులు , క్రిమినల్ కేసులు నడుస్తున్నాయన్నారు . కక్షి దారులకు ఇబ్బంది కలగకుండా సంబంధిత ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు కేసులు ఉన్నటువంటి ప్రతిఒక్కరు హాజరై వాయిదా చూసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె .వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అదనపు జూనియర్సివిల జడ్జివి .నాగేశ్వరరావు నాయక్,రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ ,కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృధ్వి రామయ్య, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె . వి.సత్య వాణి,సీనియర్ న్యాయవాదులు అల్లం గనిరాజు , ముసిని సర్వారాయుడు, వి. గోపాలరావు, మల్లిడి హరినాధ రెడ్డి , మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## మోడరన్ ప్రైమరీలో చిట్టి బుర్రలు- సైన్స్ ఆవిష్కరణలో దిట్టా...!

### చూపరులను ఆకట్టుకున్న సైన్స్ ఆవిష్కరణలు

రామచంద్రపురం, ఫిబ్రవరి 28(శ్రీచక్ర)జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టి బుర్రలు గట్టి ఆలోచనలతో సైన్స్ ఆవిష్కరణలు అన్న చందాన ప్రతి ప్రాజెక్టు ఆసక్తిని రేకెత్తించేలా చిన్నారులు రూపొందించడం విశేషం.దీంతో ఇక్కడ వారి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకుంటుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ నందు చిన్నారులు తమ ప్రదర్శనలను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా మోడరన్ ఏ బి సి ప్రైమరీ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్ స్ఫూర్తితో చిన్నతనం నుంచి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో అబ్బురపరిచేలా ప్రాజెక్టుల రూపకల్పన చేసిన విద్యార్థులను, గైడ్ టీచర్లను రమాదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించడానికి రైతులు సహకరించాలి.

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



కాళ్ళ ఫిబ్రవరి 28( శ్రీ చక్ర)శుక్రవారం కాళ్ళ గ్రామంలో జరుగుచున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, మ్యాప్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే పై రైతులతో మాట్లాడాతూ సర్వే ప్రయోజనాలను వివరించారు. వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. రీ సర్వే చేసేముందు అధికారులు మీకు నోటీసులు అందజేసి స్వయంగా సమాచారాన్ని తెలియజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులకు సంబంధించి రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దస్తావేజుల్లో తప్పులు



ఉంటే అధికారులు దృష్టికి తీసుకువచ్చి సరి చేయించుకోవాలని అన్నారు. భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే నిర్వహించేముందు సంబంధిత శాఖ అధికారులు భూ యజమానులకు తెలియజేయాలన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలని సూచించారు. రైతులు ఏమైనా అభ్యంతరాలు తెలిపితే నమోదు చేసుకోవాలన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు రీ సర్వేలో ఎటువంటి తప్పిదములు లేకుండా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అధికారులును ఆదేశించారు.ఈ సందర్భంలో తాహసిల్దార్ గొల్లమంద సుందర్ సింగ్, మండల సర్వే ఎన్.ప్రవీణ్, ఆర్.ఐ లక్ష్మి కిరణ్, వీఆర్వో శివ నాగరాజు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ విద్యా సంస్థల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం...!



రామచంద్రపురం, ఫిబ్రవరి 28( శ్రీచక్ర)శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని రామచంద్రపురం పట్టణం మోడరన్ జి. ఆర్. సి. జూనియర్ కాలేజీ నందు స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపల్ సి. హెచ్. రాజేష్ పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయం అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని,భవిష్యత్ లో ఉన్నత స్థానం సాధించిసమాజాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కాలేజీ సైన్స్ అధ్యాపకుల నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, ఇంటర్మీడియట్ స్టాఫ్,జెఈఈ సెక్షన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ప్రశాతంగా ముగిసిన మండలి పోరు

### 5392 మంది ఓటర్లు 68 శాతం పోలింగ్ నమోదు









రామచంద్రపురం, ఫిబ్రవరి 28(శ్రీచక్ర) ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్నికకు సంబంధించి పోలింగ్ గురువారం రామచంద్రపురం పట్టణంలో ఏర్పాటు చేసిన ఏడు పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సమయం ముగిసేసరికి ఇక్కడ ఏర్పాటు చేసిన ఏడు పోలింగ్ బూతుల్లో 68 శాతం ఓటింగ్ నమోదయిందని రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం, రామచంద్రపురం టౌన్ పరిదిలో 5392 మంది ఓటర్లు ఉన్నారు.గురువారం పోలింగ్ సమయం. ముగిసేసరికి 166 వ ,భూత్లో 618 ఓటర్లుకు 431 మంది తమతమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.167 భూత్లో , 837 మంది ఓటర్లు ఉండగా 588 మంది ఓటర్లు తమతమ ఓటు హక్కు వినియోగించుకున్నారు అలాగే168 పోలింగ్ బూత్లో 795,మంది ఓటర్లకు గాను, 551మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అలాగే 169 వ, బూత్లో 677 మంది ఓటర్లకు గాను 464 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే విధంగా 170 ,వ బూత్లో 828 మంది ఓటర్లకు గాను 555 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 171 వ ,భూత్లో 909 మంది ఓటర్లుకు గాను 578 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 172 వి,భూత్లో 728మందిఓటర్లుకుగాను 500 మంది ఓటర్లు తమతమ ఓటు హక్కు వినియోగించుకున్నారు దీంతో మొత్తం 7 పోలింగ్ బూత్లో 68 శాతం ఫోలోంగ్ నమోదు అయ్యింది. అలాగే ఆయా బూతుల్లో 24 మంది సిబ్బందిలో పిఓ,ఓపిఓ ,మైక్రో అబ్జర్వర్స్,తమతమవిదులునిర్వహించగా, రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పురస్కరించుకుని ద్రాక్షారామం, రామచంద్ర పురం పోలీసుస్టేషన్ల పరిదిలో ఎస్సైలు , ఎం.లక్ష్మణ్, నాగేశ్వరరావు,లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు, పోలింగ్ జరిగా ప్రదేశాల్లో189/2 ప్రకారం ఆయాచోట్ల నిబంధనలు పాటించాలని హెచ్చరించారు . దీంతో ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసేవరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది పోలింగ్ సరళిని రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల అయాచోట్ల పరిశీలించిచారు. ఈసందర్భంగా రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ పర్యవేక్షణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాతంగా ముగిసిన మండలి పోలింగ్

### కాజులూరులో 63.16 శాతం నమోదు
### నాలుగు పోలింగ్ బూత్లో 1282 మంది ఓటుహక్కు వినియోగం





కాజులూరు, ఫిబ్రవరి 28(శ్రీచక్ర) ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్నికకు సంబంధించి పోలింగ్ గురువారం కాజులూరు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సమయం ముగిసేసరికి ఇక్కడ ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ బూతుల్లో 63. 16% ఓటింగ్ నమోదయిందని కాజులూరు తహసిల్దార్ జీ.ఆర్.ఠాగూర్ పేర్కొన్నారు.మండల పరిధిలో మొత్తం 2351 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 1282 మంది తమతమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల సమయానికి కేవలం 19 శాతం శాతం ఓట్లు పోలింగ్ కాగా పోలింగ్ ముగిసిన సమయానికి 173 , పోలింగ్ బూత్లో 619 మంది ఓటర్లకు గాను, 392 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అలాగే174 వ, బూత్లో 576 మంది ఓటర్లకు గాను 370 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే విధంగా 175 ,వ బూత్లో 585 మంది ఓటర్లకు గాను 365 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే 176 వ భూత్లో 571 మంది ఓటర్లుకు గాను 358 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో మొత్తం నాలుగు పోలింగ్ బూత్లో 63.16 శాతం ఫోలోంగ్ నమోదు అయ్యింది.అలాగే ఆయా బూతుల్లో 24 మంది సిబ్బందిలో పిఓ,ఓపిఓ ,మైక్రో అబ్జర్వర్స్,తమతమవిదులునిర్వహించగా, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పురస్కరించుకుని బందోబస్తు నిర్వహించారు, పోలింగ్ జరిగా ప్రదేశాల్లో189/2 ప్రకారం ఆయాచోట్ల నిబంధనలు పాటించాలని హెచ్చరించారు . దీంతో ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసేవరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంతాపం

కర్నూల్నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కలుషిత నీరుతాగి ఇద్దరు మృతి చెందడం పట్ల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. మృతులు రహంతుల్లా (50), శివపురం గ్రామానికి చెందిన బసిరూన్ (60) ఆత్మకూరులో బంధువుల ఇంటికి వచ్చి కలుషిత నీరు తాగి మృతి చెందడం భాధేస్తోందని ఎంపీ శబరి అన్నారు. మృతులకు సంతాపం తెలిపి , వారి కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు. వెంటనే పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, బాధితులకు అన్ని వైద్య సేవలు అందించాలని, పారిశుధ్య పనులు మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు . అస్వస్థతకు గురైన ఆరుమందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వాంతులు, విరే చనాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు మృతి చెందారన అన్నారు.

## మార్చి నెలాకరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి:జిల్లా హౌసింగ్ పీడీ సత్యనారాయణ

కాజులూరు, ఫిబ్రవరి 28( శ్రీచక్ర)మార్చి నెలాఖరు లోపు అనుమతి పొందిన ప్రతి గృహ లబ్ధిదారుడు తమతమ గృహాలను పూర్తిచేసుకోవాలని లేనిపక్షంలో సకాలంలో బిల్లులు పొందలేదని కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్.వి.సత్యనారాయణ పేర్కొన్నారు.ఈమేరకు శుక్రవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయ భవనంలో కాజులూరు ఎంపీడీవో జే.రాంబాబు అధ్యక్షతన హౌసింగ్, ఎం .జి .ఎస్ .ఆర్. ఇ.జి .ఎస్. ప్రోగ్రెస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారిణ, డ్రామా పీడీ అడపా వెంకటలక్ష్మి , హౌసింగ్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో హౌసింగ్ నిర్మాణానికి సంబంధించి ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న నేపథ్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో గ్రామాల వారిగా రివ్యూ చేసారు. ఈ సందర్భంగా హౌసింగ్ పిడి సత్యనారాయణ మాట్లాడుతూ గృహ నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతిఇల్లు మార్చి 31 లోపు పూర్తి చేయాలనీ, ప్రతి లబ్ది దారునికి తెలియజేయాలని సమావేశంలో ఆయన సూచించారు . 2024 -25 బడ్జెట్ ముగియనున్న నేపథ్యంలో సకాలంలో ఇల్లు పూర్తి చేసుకోకపోతే బిల్లులు మంజూరు చేయడం కష్టమవుతుందని ఆయన సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే యం.జి.యన్. ఆర్.ఇ.జి.యస్ కి సంబంధించి సి.సి. రోడ్లు , పశువుల షెడ్లులకు సంబంధించిన ప్రోగ్రెస్ పై ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, ఇ.జి.యస్ అదికారులులతో దోమపిడికడపవెంకటలక్ష్మిరివ్యూచేసారు.ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమార్చి 31 నాటికి, మొదలు పెట్టిన ప్రతి పని పూర్తి చేసి పేమెంట్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇచ్చిన టార్గెట్ ల ఆధారంగా ఉపాధి హామీ వేతనదారులకు పనులు కల్పించాలని ఈసందర్భంగా పిండి వెంకటలక్ష్మి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వై. శ్రీనివాసరావు, డిఇ,కె వి వి ఎస్ ప్రసాద్, ఏఇ, పి.శ్రీనివాసరావు, ఎంపీడీవో జె .రాంబాబు, వెలుగు డిపార్టుమెంటు ఏపిఎం, ఎం.జి.ఎన్.ఆర్ జిఎన్.సిబ్బంది,ఇంజినీరింగ్అసిస్టెంట్లుఏపీవో,ఈసీ, టిఎస్ , ఎఫ్ ఏ ఎస్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



# ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్

**కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉంది అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత:ఎంపి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు ఫిబ్రవరి 28ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ. 3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ. 48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ. 18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ. 19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ. 18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్‌లో రూ. 13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

## చిట్టేడు జెడ్ పి యు పి లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కోట ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) : కోట మండలం చిట్టేడులోని ఎన్.సి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారత శాస్త్రవేత్త,వైద్యుడు సర్ సి.వి.రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశం 'జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారని, 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన అమల్లోకి వచ్చిందిని,అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులుకు సైన్స్‌ను చదవడానికి,ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి జరుపుకుం టారని,ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుం టారని,2025 వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్,ఇన్నోవేష న్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. పాఠశాలలో భారతీయ సంస్కృతిని, సైన్సును రెండింటిని కలుపుకుంటూ లఘు నాటకాలు కూడా ప్రదర్శిం చారు. ఈ పాఠశాల నందు విద్యార్థులు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు కూడా సాధించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం సైన్సు ఉపాధ్యాయులు జయంతి,సువర్ధన,సుబ్బమ్మ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు,ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ ఆనంద్

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు. ఫిబ్రవరి 28రాబోయే ఆర్థిక సంవత్సరంలో మంచి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ 2025-26 పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అధికారులు, యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి నిరుద్యోగులకు వారి ప్రాంతాలలోనే ఎక్కువ మందికి ఉపాధి కలిగే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశం లో జరిగిన స్కిల్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యాం,, డి ఆర్ డి ఎ పిడి నాగ రాజ కుమారి, బిసి,ఎస్సీ కార్పొరేషన్ ఇ డి ఏ.నిర్మలా దేవి,గిరిజన సంక్షేమ అధికారి పరిమళ పలువురు అధికారులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ హెచ్చరిక**





రామచంద్రాపురం, ఫిబ్రవరి 28(శ్రీచక్ర):వాహనదారులు ఒక మీదట ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని రామచంద్రపురం డిఎస్పి బి.రఘువీర్ వాహనదారులను హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి డిఎస్పీ కార్యాలయంలో ఆయన స్థానిక ఎస్సై నాగేశ్వరరావు సిఐ వెంకటరమణలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వాహనదారులు పాటించవలసిన పలు నిబంధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ రఘువరన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మోటార్ వాహనాల చట్టం ప్రకారం వాహనాలను నడిపి వాహన చట్టాలను ఉల్లంగించిన యెడల నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాల ప్రకారం జరిమానా తోపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. 2019 కొత్త వాహని మోటారు. సవరణ చట్టం ప్రకారం ట్రాఫిక్ ఉల్లంగనలకు జరిమానాలు గణనీయంగా పెంచడం జరిగిందని తెలిపారు ఈ చట్టం మార్చి 1 వతెది ననుండి అమలులోకి రానున్నాయి అని చెప్పారు. ఈవిషయంలో వాహన దారులు గమనించి ట్రాఫిక్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ సూచించారు. భద్రతా వారోత్సవాల కార్యాక్రమాలలలో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు, వాహన దారులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వినియోగించరాదని, మద్యం సివించి వాహనాలు నడపరాదని, తగిన వేగంతో వాహనాలను నడపాలని సూచించారు. ప్రామాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడి జీవన విధానము తలక్రిందిలవుతుంది. కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు ఎవరి రక్షణ వారే కల్పించుకుని జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఎదుటి వారి ప్రాణాలను కూడా రక్షిందాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుతే 5000 రూపాయిల వరకూ జరిమానా విధించడం జరుగుతుందని, మద్య , మాదక ద్రవ్యాలు సేవించి వాహనాలు నడిపినట్లయితే మొదటి సారి 10000 రూపాయిల జరిమానా తోపాటు ఆరు నెలల జైలు శిక్ష. పదే పదే జరిగే అపరాధం కోసం 15000 రూపాయిలు జరిమానా తోపాటు జైలు శిక్ష 2 సంవత్సరాల వరకూ విధించడం జరుగుతుందని చెప్పారు. హెల్మెట్ ధరించకుండా మోటార్ వాహనాన్ని నడుపినట్లయితే 1000 రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని అలాగే పలువిధాలుగా జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఇకమీదట ఈవిషయంలో ఎప్పుటి కప్పుడు నిఘాతో కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు డిఎస్పీ రఘువీర్ సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కార్తీక్

**ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి**





శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, ఫిబ్రవరి 28ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించు కొవలసిందిగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు. ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు రూరల్ మండలం కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, సరిపోవు గోతపు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేలిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వే బ్రిడ్జి, అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఓకు సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహణకు సహకార, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు, డీఎస్ఓ అంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




కోట ఫిబ్రవరి 28 (శ్రీచక్ర): పేద విద్యార్థులకు అందిస్తున్న దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట పట్టణంలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25వ ఉత్తమ విద్యార్థుల అభినందన ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు నెల్లూరు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా 60 మంది విద్యార్థినీ,విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు పాఠశాల ప్రాముఖ్యత గురించి కొనియాడారు .25 ఏళ్లుగా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదు బహుమతులను అందజేయడం అభినందనీయమని చెప్పారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఇటీవల గణతంత్ర అవార్డును తీసుకున్న పాఠశాల పీడీ వల్లీ అహ్మద్ ను పాఠశాల సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోట,వంజివాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రధానో పాధ్యాయులు ఉదయ్ భాస్కర్, నాగయ్య,ఆవుల సుబ్బయ్య,వెంకటేశ్వర్లు,డ్రాయింగ్ ఉపాధ్యాయులు పలగాటి. శ్రీనివాసులు రెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ ఎస్కే. హాజీరా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ సైన్స్ యొక్క ఆవిష్కరణలే మాట్లాడుతున్న శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి.కిషోర్

కోట ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) : ప్రస్తుతం మనమందరం అనుభవిస్తున్న సౌకర్యాలు అన్నీ సైన్స్ యొక్క ఆవిష్కరణలేనని శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సి వి.రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ రోజు ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ సర్ సి. వి. రామన్ సైన్స్ కొరకు చేసిన ఆవిష్కరణలను కొనియాడారు. ఆయన ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ప్రయోగానికి గాను ఆయనకు నోబెల్ బహుమతి వచ్చినది అని, సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు,ఆసియా వ్యక్తి సి.వి.రామన్ అని కొనియాడారు. అదేవిదంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు యువకులకు సైన్స్ యొక్క ప్రముఖ్యతను తెలియజేయడం,వారిని సైంటిఫిక్ పరిశోధనలవైపు ప్రోత్సాహించడం అని తెలియజేసారు,ప్రస్తుతం మనమందరం అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ సైన్స్ యొక్క ఆవిష్కరణలేనని,అదేవిదంగా విద్యార్థులందరు సైన్స్ పట్ల మంచి అవగాహన కలిగివుండి భవిష్యత్తులో రాబోవు అంతర్జాతీయ సమస్యలకు సైన్స్,క్నాలజీ ద్వారా పరిష్కారాలు కనుగొని గొప్ప శాస్త్రవేతలుగా తయారుకావాలని కోరారు. ఈ సందర్భంగా సైన్స్ దినోత్సవం గురించి చిన్నారులు ఆంగ్లంలో అనర్గలంగా మాట్లాడారు అలాగే ఎన్నో రకాల సైన్స్ ప్రాజెక్ట్ లను స్వయంగా రూపొందించి ప్రదర్శించారు,వీటిలో హాస్పిటల్ కు ఉపయోగపడే సెలైన్ అలారం,చంద్రయాన్ 3,ఆటోమేటిక్ వీధి దీపాలు,గ్రీన్ హౌస్,హ్యూమన్ అనాటమి,రోబోటిక్స్ వంటి ప్రయోగాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులందరు హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను సైన్స్ పట్ల ఇంతగా ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు,పాఠశాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.






## పోలీసుల అదుపులో టిప్పర్,జేసీబీ





శ్రీచక్ర ప్రతినిధి సైదాపురం ఫిబ్రవరి 28సైదాపురం మండల పరిధిలోని, గులించర్ల గ్రామంలో,ప్రభుత్వ అనుమతులు లేకుండా తెల్లరాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్న,ఒక టిప్పర్, మరియు ఒక జేసీబీ ని శుక్రవారం నాడు సైదాపురం యస్సై క్రాంతి కుమార్ అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యస్సై క్రాంతికుమార్ మాట్లాడుతూ,గులించర్ల గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,తెల్లరాయి త్రవ్వకాలు జరుపుతున్నరన్న సమాచారం మేరకు, దాడులు నిర్వహించి ఒక జేసీబీని, అదేవిదంగా తెల్లరాయిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఒక టిప్పర్ ను, అదుపులోకి తీసుకుని వీటిపై కేసు నమోదు చేయడం జరిగిందని అయన తెలిపారు. ఈ దాడిలో ఆయనతో పాటు హోంగార్డ్ భాష, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అట్టహాసంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం

కోట ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) : కోట మండలంలోని విద్యానగర్ కొత్తపాలెం రోడ్డు సమీపంలో ఉన్న శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ నీలం.సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నీలం.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ యొక్క విశిష్టతను గూర్చి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ముఖ్య అతిధిలు పరిశీలించి ఎంపికైన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా శ్రీనివాస స్కూలు కరస్పాండెంట్ నీలం.సురేందర్ రెడ్డి విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగతంగా ప్రతి విషయం పట్ల క్రొత్త క్రొత్త విషయాలను తెలుసుకోవాలనే కుతూహలత ఉండేవిధంగా ముందుస్తుగా ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# స్పోర్ట్స్ న్యూస్

## అదే జరిగితే.. ఆఫ్ఘనిస్థాన్-భారత్ జట్ల మధ్య సెమీ-ఫైనల్.. ట్విస్ట్ ఏంటంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ లో ఏ ఏ జట్లు ఆడతాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్- ఏ నుంచి ఇప్పటికే టీమిండియా, న్యూజిలాండ్ జట్లు సెమీస్ కు చేరుకోగా.. అదే గ్రూప నుంచి ఆతిథ్య పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించాయి. గ్రూప్ -బీ నుంచి ఒక్క జట్టు కూడా సెమీస్ కు చేరుకోకపోవడం గమనార్హం. గ్రూప్-బీ నుంచి ఇంగ్లాండ్ జట్టు ఎలిమినేట్ కాగా.. సెమీస్ బెర్తుల కోసం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్టు పోటీ పడుతున్నాయి. ఆసీస్, సౌతాఫ్రికా జట్లకు ఆఫ్ఘనిస్తాను పోటీ ఇస్తోంది. బుధవారం లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ ను ఓడించి ఆఫ్ఘనిస్తాన్ సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్ సెమీ-ఫైనల్ చేరాలంటే నేడు




ఆస్ట్రేలియాపై కచ్చితంగా గెలిచి తీరాలి. కానీ ఒకవేళ ఆఫ్ఘనిస్తాన్ ఓడిపోతే.. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు సెమీస్ కు చేరుతాయి. ఒకసారి గ్రూప్-బీ పాయింట్ల పట్టికను చూస్తే.. సౌతాఫ్రికా 3 పాయింట్లతో మొదటి స్థానంతో, ఆస్ట్రేలియా అదే 3 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా.. రెండు పాయింట్లతో ఆఫ్ఘనిస్తాన్ మూడో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ పై ఆస్ట్రేలియా గెలిస్తే 5 పాయింట్లతో సెమీస్ కు చేరుతుంది. మరోవైపు ఇంగ్లండ్ పై దక్షిణాఫ్రికా గెలిస్తే ఆ జట్టు కూడా 5 పాయింట్లతో సెమీ-ఫైనల్ కు చేరుతుంది. అయితే నెట్ రన్ రేట్ ఆధారంగా గ్రూప్-బీలో మొదటి, రెండో స్థానాలు నిర్ధారించబడతాయి.మరో వైపు ఆసీస్ పై ఆఫ్ఘనిస్తాన్ గెలిచి.. ఇంగ్లండ్ పై సౌతాఫ్రికా గెలిస్తే.. మొదటి స్థానంలో దక్షిణాఫ్రికా, రెండో స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ లు సెమీస్ కు చేరుకుంటాయి. ఈ క్రమంలోనే భారత్ తో సెమీ-ఫైనల్ ఎవరు ఆడతారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్ -ఏ మార్చి 2న భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్ లో ఎవరు గెలిస్తే వారు గ్రూప్ -ఏలో టాప్ ప్లేస్ లో ఉంటారు. అంటే గెలిచిన జట్టు గ్రూప్ -ఏ టాపర్ గా.. ఓడిన జట్టు రెండో స్థానంలో సెమీస్ కు చేరుకుంటాయి. సెమీఫైనల్ లో గ్రూప్-ఏలోని టాపర్.. గ్రూప్-బీలోని రెండో స్థానంలో ఉన్న జట్టుతో తలపడుతుంది. గ్రూప్-బీ టాపర్.. గ్రూప్-ఏలోని రెండో స్థానంలో ఉన్న జట్టుతో సెమీస్ ఆడుతుంది.టీమిండియా మార్చి 2 న న్యూజిలాండ్ తో జరిగే మ్యాచ్ లో గెలిస్తే ఆస్ట్రేలియా లేదా సౌతాఫ్రికాతో సెమీస్ ఆడాల్సి ఉంటుంది. ఆఫ్ఘనిస్తాన్ తో కూడా సెమీస్ ఆడొచ్చు. దానికి కొన్ని లెక్కలు కలిసి రావాలి. ఆఫ్ఘనిస్తాన్ చేతిలో ఆస్ట్రేలియా ఓడిపోతే.. ఇంగ్లాండ్ పై దక్షిణాఫ్రికా గెలిస్తే.. గ్రూప్-బీ టాప్ స్థానంలో సౌతాఫ్రికా.. రెండో స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ సెమీ-ఫైనల్ కు వస్తాయి. అప్పుడు భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ మధ్య తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది.మరో లెక్క కూడా ఉంది.. ఒక వేళ న్యూజిలాండ్ పై భారత్ ఓడిపోతే.. గ్రూప్ -ఏలో న్యూజిలాండ్ టాపర్ గా, భారత్ రెండో స్థానంలో ఉంటుంది. అప్పుడు కూడా ఆఫ్ఘనిస్తాన్ తో సెమీస్ ఆడాలంటే.. ఆఫ్ఘనిస్తాన్ పై ఆస్ట్రేలియా ఓడిపోతే.. ఇంగ్లండ్ పై సౌతాఫ్రికా పరాజయం పాలైతే ఇది సాధ్యమవుతుంది. అప్పుడు ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్ -బీలో తొలిస్థానంలో ఉంటుంది. భారత్ గ్రూప్-ఏలో రెండో స్థానంలో ఉంటుంది. అప్పుడు భారత్, ఆఫ్ఘన్ జట్ల మధ్య రెండో సెమీ ఫైనల్ జరిగే అవకాశం ఉంటుంది. ఇలా టీమిండియాతో సెమీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ ఏ జట్టైనా రావచ్చు.

## ఛాంపియన్స్ ట్రోఫీలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు.. ఒక్కో పరుగుకు రూ.3లక్షలు.. ఎవరో తెలుసా?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా పాకిస్థాన్ కు చెందిన ఇమామ్-ఉల్-హక్ నిలిచాడు. ఇమామ్ ఒక్కో పరుగుకు రూ.3 లక్షలు సంపాదించాడు. ఇమామ్-ఉల్-హక్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బాబర్ ఆజం లాంటి పెద్ద ప్లేయర్ కూడా కాదు. గాయపడిన ఫఖర్ జమాన్ స్థానంలో ఇమామ్ ను జట్టులోకి తీసుకున్నారు. ఇమామ్-ఉల్-హక్ భారత్ పై కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు.. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అతనికి రూ.30 లక్షలు ఇచ్చింది. ఈ విధంగా ఇమామ్-ఉల్-హక్ ఒక్కో పరుగులు రూ.3 లక్షలు సంపాదించినట్లు అయింది.మీడియా నివేదికల ప్రకారం.. ఇమామ్-ఉల్-హక్ సాధించిన రన్స్ ఆధారంగా అత్యంత ఖరీదైన ఆటగాడిగా పరిగణించబడ్డాడు. గాయపడిన ఫఖర్ జమాన్ స్థానంలో ఇమామ్ ను భారత జట్టుతో జరిగిన రెండో మ్యాచ్ కు జట్టులో చేర్చారు. ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇమామ్ కు రూ.30 లక్షలు చెల్లించింది. భారత్ తో జరిగిన మ్యాచ్ లో అతను కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. పాకిస్థాన్ 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. పాకిస్థాన్ చివరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు చేయబడింది. ఈ విధంగా ఇమామ్ టోర్నమెంట్ లో ఒక్కో రన్ కు రూ.3 లక్షలు సంపాదించాడు.భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటి వరకు పరుగుకు దాదాపు రూ.19,672 సంపాదించాడు. రోహిత్ 2 మ్యాచ్ లకు గానూ రూ. 12లక్షలు(ఒక మ్యాచ్ కు రూ.6లక్షలు) పొందుతాడు. ఈ టోర్నమెంట్ లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 61 పరుగులు చేశాడు. దాని ప్రకారం ఒక్కో పరుగుకు రూ.19 వేలకు పైగా పొందుతాడు. ఇదిలా ఉ



ఒడగా.. తొడ కండరాల గాయం నుంచి కోలుకోవడానికి భారత కెప్టెన్ న్యూజిలాండ్ తో జరిగే చివరి లీగ్ మ్యాచ్ ఆడకపోవచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ మ్యాచ్ ఆదివారం(మార్చి 2) రోజున దుబాయ్ లో జరగనుంది. న్యూజిలాండ్, భారత్ లు ఇప్పటికే సెమీ ఫైనల్ కు చేరుకున్నాయి.భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఒక్కో పరుగుకు దాదాపు రూ.9,806 పొందుతాడు. కోహ్లీ 2 మ్యాచ్ లలో 122 పరుగులు చేశాడు. కోహహ్లీకి రూ.12 లక్షల వేతనం లభిస్తుంది. పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం తన దేశంలో అత్యధికంగా సంపాదిస్తున్న క్రికెటర్లలో ఒకరు. బాబర్ ఆజం రూ.45 లక్షల జీతం సంపాదిస్తున్నట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో బాబర్ ఒక్కో పరుగుకు దాదాపు లక్ష రూపాయలు పొందుతాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ తన రెండు మ్యాచ్ లలో 87 పరుగులు చేశాడు. బాబర్ కు పీసీబీ రూ.90 లక్షలు చెల్లించింది.

## ఆసీస్‌తో మ్యాచ్ ముందు ఆఫ్ఘన్ ఆటగాళ్ల ప్రార్థనలు.. ఫలితం దక్కేనా?

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో కీలక మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ జట్లు తలపడుతున్నాయి. ఈ రెండు జట్లు ఎలాగైనా సెమీస్ బెర్త్ ను ఖరారు చేసుకోవాలని పట్టుదలతో ఉన్నాయి. ఇంగ్లాండ్ కు షాక్ ఇచ్చి జోరుమీదున్న ఆఫ్ఘనిస్తాన్.. కంగారూలను ఓడించి సెమీస్ కు దూసుకెళ్లాలని ప్రణాళికలను రచిస్తోంది. ఆస్ట్రేలియాతో జరగనున్న కీలక మ్యాచ్ కు ముందు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దీనికి సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఈ పోస్ట్ కు నెటిజన్లు స్పందిస్తున్నారు. ఆఫ్ఘన్ ఆటగాళ్లలో





ఇది ఐక్యతకు నిదర్శనమని.. వారికి దేశం మీద ఉన్న భక్తి కనిపిస్తోందని నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలవాలని వారికి తమ మద్దతును తెలియజేస్తున్నారు.తాజాగా ఈ మ్యాచ్ కు సంబంధించి ఆఫ్ఘనిస్తాన్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా ఫీల్డింగ్ చేయనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే తొలిసారిగా ఆఫ్ఘనిస్తాన్, ఆసీస్ జట్లు తలపడుతున్నాయి. వన్డే క్రికెట్ లో ఇంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ లు జరిగాయి. ఇప్పటివరకు ఈ రెండు జట్లు మొత్తం 4 వన్డేల్లో తలపడగా.. ఈ నాలుగు మ్యాచ్ ల్లోనూ ఆస్ట్రేలియానే గెలిచింది.ఆఫ్ఘనిస్తాన్ తొలి విజయం కోసం చూస్తోంది. ఇరు జట్లకూ గెలిచే అవకాశం ఉంది. ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్ ను ఓడించిన తర్వాత ఏది గెలుస్తుందో చెప్పడం అంత సులువేం కాదు. ఆస్ట్రేలియా గతంలో పైచేయి సాధించినప్పటికీ.. ఆఫ్ఘనిస్తాన్ ను తక్కువగా అంచనా వేయలేం. ఈ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఓడిపోతే ట్రోఫీ నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది.అఫ్ఘాన్ సెమీస్ చేరాలంటే.. ఈ అద్భుతం జరగాల్సిందే! అఫ్ఘాన్ సెమీస్ చేరాలంటే.. ఈ అద్భుతం జరగాల్సిందే! “ఆస్ట్రేలియా జట్టు: మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్(సి), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ(బిఐ), గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.ఆఫ్ఘనిస్తాన్ జట్టు: రహ్మానుల్లా గుర్బాజ్(బిఐ), ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహ్మత్ షా, హష్మతుల్లా షాహిదీ(సి), అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయిబ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్ హక్ ఫారూఖీ.

## న్యూజిలాండ్ తో మ్యాచ్... భారత్‌కు షాక్





దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లను మట్టికరిపించి సెమీస్‌కు చేరింది. అయితే లీగ్ దశలో భారత్ చివరి మ్యాచ్ న్యూజిలాండ్‌తో ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు భారత్‌కు షాక్ తగిలింది. గాయం కారణంగా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కి దూరం అవుతాడని వార్తలు వినిపిస్తున్నాయి.పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ పిక్కల నొప్పితో బాధపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మైదానం వీడి కాసేపు విశ్రాంతి తీసుకున్న ఆ తర్వాత మళ్లీ ఫీల్డింగ్‌కు వచ్చాడు. అయితే ఈ నొప్పి ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో రోహిత్ ప్రాక్టీస్ సెషన్స్‌లో బ్యాటింగ్ చేయలేకయాడు. దీంతో రోహిత్ కివీస్‌తో జరిగే మ్యాచ్‌కి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే కివీస్‌తో జరిగే రోహిత్ ఈ మ్యాచ్‌కి దూరమైతే.. అతని స్థానంలో ఓపెనర్‌గా కెఎల్ రాహుల్‌ని కెప్టెన్సీ బాధ్యతలను వైస్ కెప్టెన్ అయినా.. శుభ్‌మాన్ గిల్‌కు అప్పగించే అవకాశం ఉంది.

## కీలక మ్యాచ్‌లో రెండు వికెట్లు కోల్పోయిన అఫ్ఘాన్




లాహోర్: ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా గఢాఫీ స్టేడియం వేదికగా సెమీస్‌లో స్థానం కోసం ఆస్ట్రేలియాతో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్థాన్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘానిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకొంది. కానీ, తొలి ఓవర్‌లోనే రెహ్మానుల్లా గుర్బాజ్(0) స్పెన్సర్ జాన్సన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో కష్టాల్లో పడిన జట్టుకి ఇబ్రహీం జార్డన్, సెదికుల్లా అటల్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పే ప్రయత్నం చేశారు. రెండో వికెట్‌కి ఇరువురు కలిసి 70 పరుగులు జోడించారు. అయితే అడం జంపా బౌలింగ్‌లో ఇబ్రహీం జార్డన్(22), లబుషేన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. దీంతో 17 ఓవర్లు ముగిసేసరికి అఫ్ఘానిస్థాన్ జట్టు 2 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. క్రీజ్‌లో సెదికుల్లా అటల్(35), రహ్మత్ షా(6) ఉన్నారు.


## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌ను ఓడిస్తాం.. ఆఫ్ఘన్ ఫ్యాన్స్ వార్నింగ్



ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆఫ్ఘనిస్తాన్ గెలిచిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్ లో 8 పరుగుల తేడా ఆఫ్ఘనిస్తాన్ జట్టు గెలిచింది. ఇంగ్లాండ్ పై విజయంతో ఊపుమీదున్న ఆఫ్ఘన్ జట్టు.. నేడు ఆస్ట్రేలియాతో తలపడుతోంది. ఒకవేళ ఆసీస్ పై ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధిస్తే నేరుగా సెమీ-ఫైనల్ చేరే అవకాశాలు ఉన్నాయి.ఇంగ్లాండ్ పై ఆఫ్ఘనిస్తాన్ గెలవడంతో ఆ దేశ క్రికెట్ అభిమానులు చాలా ఆనందంలో ఉన్నారు. అయితే కొందరు అభిమానులు టీమిండియాను ఓడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అన్ని జట్లకూ ఓటమి రుచి చూపించామని.. భారత్ ఒక్కటే మిగిలి ఉందన్నారు. ఆ జట్టును దుబాయ్ లో ఓడిస్తామని ఆఫ్ఘన్ ఫ్యాన్స్ అన్నారు. ఆస్ట్రేలియా, భారత జట్లే కాదు ఏ జట్టూ తమ ముందు నిలవలేదని వారు అన్నారు. ఆఫ్ఘన్ ఫ్యాన్స్ వ్యాఖ్యల నేపథ్యం టీమిండియా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు గెలవాలని కోరుకోవడం కరెక్టే కానీ.. అతి విశ్వాసం పనికి రాదని టీమిండియా ఫ్యాన్స్ వారిపై మండిపడుతున్నారు.లాహోర్ లోని గడాఫీ స్టేడియం వేదికగా ఆఫ్ఘన్-ఆసీస్ లు నేడు తలపడుతున్నాయి. ఇంగ్లాండ్ ను ఓడించి విజయోత్సాహంతో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ ఆస్ట్రేలియాను ఓడించి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ ను ఓడించి సెమీస్ కు చేరాలని ఆసీస్ కృతనిశ్చయంతో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ తో జరిగిన వన్డే మ్యాచ్ లలో ఆసీస్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. మరి ఈ మ్యాచ్ లో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## భారత జట్టు ప్లేయింగ్ 11లో మార్పులు!.. ఆ ఇద్దరికి చోటు?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ అద్భుతంగా రాణిస్తోంది. ఈ టోర్నమెంట్ లో మరో ఇద్దరు ఆటగాళ్లు వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్ లకు ప్లేయింగ్ ఎలెవన్ లో అవకాశం లభిస్తుందా.. అనే అంచనా మొదలైంది. ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్ కోసం భారత జట్టులో వారిద్దరిని అదనపు స్పిన్నర్లుగా చేర్చారు. వారిలో వరుణ్ చక్రవర్తి మొదటి మ్యాచ్ నుంచే ప్లేయింగ్ ఎలెవన్ లో కచ్చితంగా స్థానం పొందుతాడని భావించారు. మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ కూడా వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకోవాలని పట్టుబట్టారు.ప్రస్తుతం భారత జట్టు ముగ్గురు స్పిన్నర్లను ఉపయోగిస్తోంది. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ లు అద్భుతంగా రాణిస్తున్నారు. కాబట్టి వారిని తొలగించడం జట్టు సమతుల్యతను ప్రభావితం చేస్తుందనే భయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే భారత జట్టు ఇప్పటికే సెమీ-ఫైనల్స్ కు చేరుకుంది కాబట్టి.. జట్టు ప్లేయింగ్ ఎలెవన్ లోని కొంత మంది ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వవచ్చని విమర్శకులు కూడా చెబుతున్నారు.ఈ క్రమంలో రవీంద్ర జడేజాకు విశ్రాంతి ఇచ్చి.. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను ప్లేయింగ్ ఎలెవన్ లో చేర్చవచ్చని.. కుల్దీప్ యాదవ్ కు విశ్రాంతి ఇచ్చి, అతని స్థానంలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ప్లేయింగ్ ఎలెవన్ లో చేర్చవచ్చని కొందరు సూచిస్తున్నారు. ఈ మ్యాచ్ లో వారి ఆటను గమనిస్తే.. సెమీ ఫైనల్స్ లేదా ఫైనల్ సమయంలో ఒక కీలక ఆటగాడు గాయపడితే.. వరుణ్ లేదా సుందర్ లను జట్టులో భర్తీ చేయడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది.




# ఫంకీ సెట్స్ లో జాయిన్ అయిన కాయదు




: గతంలో మూడేళ్ల కిందట శ్రీ విష్ణు అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కాయదు లోహర్ ఇప్పుడు రీసెంట్ గా రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను పలకరించింది. అల్లూరి సినిమా డిజాస్టర్ అవడంతో కాయదుకి పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ డ్రాగన్ మూవీతో అమ్మడు మంచి క్రేజ్ తెచ్చుకుంది. డబ్బింగ్ మూవీ అయినా ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. దీంతో కాయదు పై తెలుగు దర్శకనిర్మాతల ఫోకస్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే అమ్మడుకు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్టు దక్కింది. విశ్వక్ సేన్ హీరోగా అనుదీప్ కెవి దర్శకత్వంలో సితార ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తున్న ఫంకీ సినిమాలో కాయదు ఛాన్స్ కొట్టేసింది.సితార బ్యానర్ లో ఆఫర్ కొట్టేయడమంటే ఓ రకంగా అమ్మడు బంపరాఫర్ కొట్టేసినట్టే అని చెప్పాలి. ఇక అసలు విషయానికొస్తే అనుదీప్- విశ్వక్ సినిమా ప్రస్తుతం సెట్స్ పై ఉంది. ఈ సినిమా సెట్స్ లో తాజాగా కాయదు జాయినైంది.

హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ లో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా, విశ్వక్ సేన్, కాయదు కాంబినేషన్ సీన్స్ ను ఈ షెడ్యూల్ లో తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ముంబై భామ కాయదు, ఇప్పటికే తమిళం నేర్చేసుకుంది. అల్లూరి టైమ్ లోనే కొంచెం తెలుగును కూడా అర్థం చేసుకున్న ఈ భామ ఇప్పుడిప్పుడే తెలుగులో కూడా క్యూట్ గా కొన్ని పదాలను పలుకుతోంది. ఇక సినిమా విషయానికొస్తే ఎలాగైనా ఈ సినిమాతో మంచి హిట్ కొట్టాలని అటు విశ్వక్ సేన్, ఇటు డైరెక్టర్ అనుదీప్ చూస్తున్నారు. ఫంకీ హిట్ అయితే కాయదుకి కూడా తెలుగులో మరిన్ని అవకాశాలు క్యూ కడతాయి. రీసెంట్ గా లైలా సినిమాతో డిజాస్టర్ అందుకున్న విశ్వక్ సేన్ ఇక మీదట తను నటించే ప్రతీ సీన్ ఆడియన్స్ ను ఆకట్టుకునేలా చేస్తానని తెలిపాడు. అనిరుధ్ పై ఎంతో నమ్మకంతో ఉన్న విశ్వక్ కు ఈ సినిమా అయినా తను కోరకుంటున్న హిట్ ను ఇస్తుందేమో చూడాలి.

# అనగనగా ఒక రాజు షూటింగ్‌పై లేటెస్ట్ అప్డేట్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన ప్రైమ్ టైమ్ మొత్తాన్ని వేస్ట్ చేస్తున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత నవీన్ నుంచి మరో సినిమా వచ్చింది లేదు. మధ్యలో యాక్సిడెంట్ వల్ల కొంచెం బ్రేక్ రావడం ఓకే కానీ ఆ యాక్సిడెంట్ నుంచి కోలుకున్న తర్వాత కూడా నవీన్ వరుస పెట్టి సినిమాలు చేయడం లేదు. చేసిన ఒక్క సినిమా అయినా ఆడియన్స్ కు ఫుల్ లెంగ్త్ లో ఎంటర్టైన్మెంట్ ఇవ్వాలని కథలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాడు. ప్రస్తుతం నవీన్ హీరోగా నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొత్త డైరెక్టర్ మారి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మొన్నా మధ్య నవీన్ బర్త్ డే సందర్భంగా చిత్ర యూనిట్ అనగనగా ఒక రాజు టీజర్ ను రిలీజ్ చేసింది. గొప్పలకు పోయే రాజు గారి పెళ్లి ఎలా ఉండబోతుందనే నేపథ్యంలో టీజర్ ను కట్ చేశారు. టీజర్ చాలా ఫ్రెష్ గా ఎంటర్టైనింగ్ గా అనిపించింది. అప్పటివరకు ఈ సినిమాపై ఉన్న అంచనాలను టీజర్ ఒక్కసారిగా పెంచేసింది. నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ గురించి తాజాగా బజ్ వినిపిస్తుంది. మార్చి 2 నుంచి అనగనగా ఒక రాజు షూటింగ్ రాజమండ్రిలో జరగనున్నట్టు సమాచారం. ఒక వారం



పాటూ అక్కడే ఈ షెడ్యూల్ జరగనున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొననుంది. మార్చి 4న ఆమె పుట్టినరోజును కూడా మీనాక్షి అనగనగా ఒక రాజు సెట్స్ లోనే జరుపుకోనున్నట్టు తెలుస్తోంది. 2025లోనే ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. కాకపోతే ఎప్పుడనేది ఇంకా స్పష్టత రాలేదు.

# కింగ్స్టన్ ట్రైలర్: సముద్రపు లోతుల్లో అంతుచిక్కని రహస్యం

స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలో బిజీబిజీగా హిట్స్ అందుకుంటున్న జీవి ప్రకాష్ కుమార్ హీరోగా కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని అందుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఇక ఈసారి అతను మరో డిఫరెంట్ ఫాంటసీ అడ్వెంచర్ సినిమాతో రాబోతున్నాడు. ఇండియన్ సినిమా పరిశ్రమలో మొదటిసారి సముద్ర అడ్వెంచర్ ఫాంటసీగా కింగ్స్టన్ సినిమా రూపొందింది. ఇక సినిమా ట్రైలర్ విడుదలై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. తెలుగులో ఈ సినిమాను గంగా ఎంటర్టైన్మెంట్స్ ద్వారా మహేశ్వర్ రెడ్డి గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు. తెలుగులో కూడా ఈ సినిమా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. జీవీ ప్రకాష్ కుమార్ 25వ సినిమాగా రానున్న ఈ చిత్రం సముద్రపు లోతుల్లో దాగున్న రహస్యాల కథను వెల్లడించబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గోకుల్ బెన్నోయ్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమా, విజువల్ ట్రీట్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ నేరుగా మిస్టరీ మూమెంట్‌తో ప్రారంభమవుతుంది. ఒక అద్భుతమైన కోస్టల్ విలేజ్‌ను పరిచయం చేస్తూ, సముద్రపు నడుమ నిగూఢమైన సంఘటనలు ఏవో చోటుచేసుకుంటున్నట్లు చూపించారు. జీవీ ప్రకాష్ కుమార్ 25వ సినిమాగా రానున్న ఈ చిత్రం సముద్రపు లోతుల్లో దాగున్న రహస్యాల కథను వెల్లడించబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గోకుల్ బెన్నోయ్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమా, విజువల్ ట్రీట్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ నేరుగా మిస్టరీ మూమెంట్‌తో ప్రారంభమవుతుంది. ఒక అద్భుతమైన కోస్టల్ విలేజ్‌ను పరిచయం చేస్తూ, సముద్రపు నడుమ నిగూఢమైన సంఘటనలు ఏవో చోటుచేసుకుంటున్నట్లు చూపించారు. చావులు దినాలు.. ఘటనలతో సతమతమవుతున్న గ్రామంలో అంతు చిక్కని అగాధం ఉన్నట్లు హైలెట్ చేశారు. అక్కడ ఉన్న గ్రామస్థులకు తెలియని ఓ ఆశకు, దురాశకు మధ్య ముడిపడిన కథ అని అర్థమవుతుంది. కింగ్స్టన్ పాత్రలో జీవీ ప్రకాష్ కుమార్ కనిపిస్తుంటే, అతని పాత్రలోని ఇన్‌టెన్సిటీ ఆసక్తికరంగా ఉంది. కింగ్‌స్టన్ క్యారెక్టర్ మిస్టీరియస్‌గా ఉండటమే కాదు, తన బాధ్యతను తెలుసుకుని పోరాడేలా కనిపిస్తోంది. సముద్రం లోపల ఏదో ప్రమాదకరమైనది దాగి ఉందని సూచించే విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేశాయి. దివ్యాభారతి, చేతన్, అళగం పెరుమాల్, ఎలంగో కుమారవేల్ వంటి తారాగణం కూడా ట్రైలర్‌లో కనిపించి ఆసక్తిని రేపారు. కింగ్‌స్టన్ ట్రైలర్ మొత్తం టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లో ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ సీన్స్ హై ఓక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉన్నాయని తెలుస్తోంది. సినిమాటోగ్రాఫర్ గోకుల్ బెన్నోయ్ సముద్ర దృశ్యాలను సాలీడ్ గా చూపిస్తూ ప్రేక్షకులను మాయలో ముంచెత్తేలా తీర్చిదిద్దారు. ఇక జీవీ ప్రకాష్ సంగీతం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌గా అదిరిపోయేలా ఉంది. ట్రైలర్ మొత్తంలో కథ గురించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వకుండా, మిస్టరీని కొనసాగిస్తూ ఉంచడం మేకర్స్ ప్లాన్ అని స్పష్టమవుతోంది. సముద్రపు లోతుల్లో ఏదో అద్భుతమైనదో, ప్రమాదకరమైనదో దాగి ఉందని సంకేతాలు ఇచ్చారు. అసలు కింగ్స్టన్ ఎవరికి వ్యతిరేకంగా పోరాడతాడు? సముద్రం లోపల దాగున్న రహస్యమేంటి? అక్కడ దెయ్యాలు ఎందుకున్నాయి? అన్నదానికి సమాధానం తెలియాలంటే సినిమా వరకు వేచి చూడాల్సిందే. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం 2025, మార్చి 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మెరైన్ అడ్వెంచర్ నేపథ్యంలో ఇలాంటి కథ ఇంతవరకు ఇండియన్ సినిమా పరిశ్రమలో రాలేదు. అందుకే, సినిమా విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించబోతుందని ట్రైలర్ స్పష్టంగా చెప్పింది. ట్రైలర్ విడుదలతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.







# వామిక ఫోటోతో రష్మిక క్షమాపణలు!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న పలు బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెల్సిందే. ఆమె బ్రాండింగ్ చేస్తున్న కంపెనీల్లో ఒనిట్సుకా టైగర్ బ్రాండ్ ఒకటి. చాలా కాలంగా రష్మిక ఈ బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరిస్తుంది. ప్రతి సంవత్సరం రష్మికతో ఫోటో షూట్ చేసి సదరు సంస్థ తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి వామిక గబ్బి ఫోటోలతో ఒనిట్సుకా టైగర్ సంస్థ తమ ఉత్పత్తులను ప్రమోట్ చేసింది. పలువురు రష్మిక ఈ సంస్థ నుంచి తప్పుకుందా అంటూ కామెంట్స్ చేస్తూ ఉంటే, కొందరు రష్మిక పారితోషికం ఎక్కువ డిమాండ్ చేయడం వల్ల ఆమెను తప్పించారని అంటున్నారు. అసలు విషయం ఏంటంటే రష్మిక గత కొన్ని వారాలుగా కాలి గాయం కారణంగా తీవ్రంగా ఇబ్బంది పడుతుంది. అందుకే ఆమె ఒనిట్సుకా టైగర్ సంస్థకు ఈ సారి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించలేనని, అంతే కాకుండా ఫోటో షూట్స్‌కి హాజరు కాలేను అని చెప్పుకొచ్చిందట. దాంతో ఆమె స్థానంలో వామిక గబ్బిని ఎంపిక చేయడం జరిగింది. తాజాగా ఒనిట్సుకా టైగర్ కొత్త బ్రాండ్ అంబాసిడర్ వామిక ఫోటోలను రష్మిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. ఈసారి సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనందుకు క్షమాపణలు చెబుతున్నాను అంటూ వామికా ఫోటోకు, ఆమె ధరించిన ఔట్ ఫిట్‌పై ప్రశంసలు కురిపించింది. రష్మిక మందన్న కాలి గాయం కారణంగా చాలా కార్యక్రమాలకు హాజరు కాలేక పోతుంది. ఇటీవల జరిగిన ఒక ఫారిన్ ఈవెంట్‌లోనూ రష్మిక హాజరు కాలేదు. మరో నెల రోజుల పాటు ఆమె పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలియజేసినట్లు సమాచారం అందుతోంది. కాలి గాయం, నొప్పితోనే ఛావా సినిమా ప్రమోషన్‌లో రష్మిక మందన్న పాల్గొన్నది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. యానిమల్, పుష్ప 2 సినిమాల తర్వాత ఇప్పుడు ఛావా సినిమా ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. కనుక రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాకుండా నేషనల్ స్టార్ హీరోయిన్ అంటూ ఫ్యాన్స్ తెగ సందడి చేస్తున్నారు. మరో వైపు ఈ అమ్మడి సినిమాల జాబితా చూస్తే పెద్దగానే ఉంది. ముందుగా రష్మిక మరో బాలీవుడ్ మూవీ సికిందర్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సల్మాన్ ఖాన్ హీరోగా మురగదాస్ దర్శకత్వంలో రూపొందిన సికందర్ సినిమా టీజర్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్‌లో రష్మిక మందన్న లుక్‌కి మంచి స్పందన వచ్చింది. కనుక మరోసారి రష్మిక సికిందర్‌తో తన సక్సెస్ జర్నీ కంటిన్యూ చేసే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు గర్ల్ ఫ్రెండ్ సినిమాలోనూ ఈ అమ్మడు నటిస్తుంది. ఇక ధనుష్ తో కలిసి నటించిన కుబేరా సినిమా జూన్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విజయ్ దేవరకొండతో కలిసి కింగ్డమ్ లోనూ కీలక పాత్రలో రష్మిక మందన్న నటించింది అనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి రష్మిక చాలా చాలా బిజీగా ఉంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**